# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 24 జనవరి 2025 | ■ 11 పేజీలు


## ఆలోచించండి.. ఓ అమ్మానాన్నా..!

## వెలుగు దివ్వెలు..



మగవారితో సమానంగా ఆడవారు పని చేస్తారు.. ఇంకా ఎక్కువే చేసే వారూ లేక పోలేరు.. ఇక్కడా అక్కడా అన్న భేదం లేకుండా ఎక్కడైనా మహిళలు రాణిస్తున్నారు.. విద్యార్థి దశ నుంచి చూసినా ఫలితాల్లో బాలికలదే పై చేయి.. ప్రతిభలో, సాహసంలో, ధీరత్వంలో, రాజకీయాల్లో, ఉద్యోగాల్లో ఒక్కటేంటి చెప్పుకుంటూ పోతే బోలెడన్ని రంగాల్లో అతివలు అగ్రగామిగా నిలుస్తున్నారు. అయినా ఎందుకో ఆడపిల్ల పుట్టగానే అయ్యో అంటున్నారు.. గర్భంలోని శిశువు ఆడా-మగా అని తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వివక్షలో మార్పు వస్తేందిఇంకా రావాల్సిన అవసరముంది.. నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

# రేషన్.. పరేషాన్..!

## జాబితాలో అర్హులకు దక్కని చోటు



- మూడోరోజు నిరసనలు, ఆందోళనలు
- అనర్హులను ఎంపిక చేశారంటూ ఆగ్రహం
- రేషన్ కార్డుల పేరుతో వసూళ్ల పర్వం
- తప్పుల తడకగా లబ్ధిదారుల జాబితా
- జాబితాలో అర్హులకు దక్కని చోటు
- ఆర్థికంగా ఉన్న, రిటైర్డ్ ఉద్యోగుల పేర్లు
- ప్రశ్నార్థకంగా బైపర్మేషన్ దరఖాస్తులు
- అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు
- ఇది నిరంతర ప్రక్రియ అంటున్న సర్కార్..
- ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభల్లో గందరగోళం

గ్రామసభల్లో పాల్గొని అర్హులైన ప్రతీ ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని వివరిస్తున్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజుల కింద ప్రారంభమైన గ్రామసభలు 'మూడు అరుపులు, ఆరు కొట్లాటల'తో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం నుంచి పథకాలు రావాలంటే గ్రామసభలకు తప్పనిసరిగా రావాలని గ్రామాల్లో చాటింపు వేయించడంతో రోజువారీ పనులు ఆపి మరీ గ్రామస్తులు సభలకు హాజరవుతున్నారు. పైగా గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వకపోవడం, అలాగే ఇంటి నిర్మాణానికి దరఖాస్తులు తీసుకోక పోవడంతో వీటికే ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఏవి రావాలన్న గ్రామ సభలే కీలకం అనే మౌత్ పబ్లిసిటీ జరగడం, అధికారుల నుంచి సరైన వివరాలు అందకపోవడంతో గందరగోళానికి దారి తీస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో అధికారులు వచ్చి లబ్దిదారుల వివరాల జాబితాను బహిరంగంగా చదువుతున్నారు. మొదటగా రేషన్ కార్డుల జాబితా, తరువాత ఇందిరమ్మ ఇళ్లు, చివరగా ఫించన్ల జాబితాను చదువుతున్నారు. ఇందులో పేరు లేని వాళ్లు మాత్రమే తిరిగి దరఖాస్తు చేయాలని చెబుతున్నారు. ఈ జాబితాలో కూడా ఇదే చివరి లబ్ధిదారుల జాబితా కాదని అధికారుల మాట. ఇందులో చదివిన వాళ్ల పేర్లను మరోసారి వెరిఫై చేసి తుది లబ్ధిదారుల జాబితాను వెలువరిస్తారని చెబుతున్నారు. ఇదే గొడవలకు కారణమవుతోంది. మరోవైపు జాబితాలో తమ పేరు లేని వాళ్లు సైతం ఇదే బాట పడుతున్నారు.

## వసంత పంచమికి.. పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- రెండు రోజులపాటు భక్తులకు అన్నదానం చేయాలి
- వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం



వసంత పంచమి వేడుకలకు బాసర సరస్వతీ ఆలయంలో పకడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం బాసర సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసంత పంచమి పండుగను పురస్కరించుకొని ఫిబ్రవరి 2,3వ తేదీల్లో బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

## ఖోఖో ఆడుతూ.. విద్యార్థి మృతి





- ఒక్కసారిగా కుప్పకూలిన 9వతరగతి విద్యార్థి
- భీంపూర్ పాఠశాలలో విషాదం

## వర్గీకరణ సాధనే అంతిమ లక్ష్యం

- తుది దశకు చేరిన వర్గీకరణ పోరాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ
- నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో డప్పుకొట్టిన మంద కృష్ణ



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు జిల్లాలో రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ పర్యటన

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు జిల్లాలో రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం పర్యటించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ వారికి మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తుందని మాజీ మంత్రి జోగురామన్న పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలపై అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచనున్నట్లు ఆయన తెలిపారు.





## నాగోబా మహాపూజకు సర్వం సిద్ధం

08లో

- నేడు గంగాజలంతో మర్రి చెట్టు వద్దకు చేరుకోనున్న మెస్రం వంశస్తులు
- ఇంద్రాదేవికి ప్రత్యేక పూజలు ■ ఏర్పాట్లు ముమ్మరం చేసిన అధికారులు
- 28న నాగోబా జాతర ప్రారంభం ■ గాది (చర్చావేదిక)కు శుద్ధిపూజలు
- ఆలయాభివృద్ధి రూ.3.60కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే బొజ్జు వినతి

# ట్రాఫిక్ నిబంధలపై అవగాహన ఉండాలి









■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
■ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి, శిబిరాన్ని రక్తదాన శిబిరం ఏర్పాటు..

**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన చోదకులందరికీ కంటి చూపు అత్యంత కీలకమన్నారు. ఇటువంటి కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వాహనచోదకులందరికీ కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా దృష్టిలోపాలను గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సలను తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రెండు రోజులపాటు చేపట్టనున్న కంటి వైద్య శిబిరంలో భాగంగా వీలైనంత ఎక్కువ మంది వాహనచోదకులకు కంటి పరీక్షలను నిర్వహించాలన్నారు. అంతకు ముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రవాణా శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. రోడ్డు ప్రమాదాల బారినపడి, ఇతర అనారోగ్య కారణాల వల్ల ఎంతోమంది సరైన సమయానికి రక్తం దొరకక మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలను చేపట్టడం ద్వారా 20 వరకు ప్రమాదకర ప్రాంతాలను ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. ప్రమాదకర డ్రైవింగ్, హెల్మెట్ లేని డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన పోశెట్టి అనే వృద్ధుని చేతిలో హెల్మెట్‌ను గమనించిన కలెక్టర్ ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరు పోశెట్టిని ఆదర్శంగా తీసుకొని ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు ముర్తాజ అలీ, రానాశ్రీ, అక్షయ్, రజినీకాంత్ లు, డిఎంహెచ్ఓ రాజేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కుమార్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



### ప్రజలకు ఇబ్బంది కలగకుండా

## ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. పేరెడ్ గ్రాండ్ జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ డేవిడ్, ఏఎస్పీలు ప్రభాకర్ రావు, చిత్తరంజన్, ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే అధికారులు సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అధికారులు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

### చెట్లు నరికివేసిన ఘటనలో

## రూ.50 వేల జరిమాన



**బెల్లంపల్లి, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో చెట్లు నరికివేత ఘటనలో ఓ మాజీ సర్పంచ్‌కు రూ. 50 వేల జరిమాన విధించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో హరితహారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మొక్కలు నాటారు. అందులో పెరిగి పెద్దవైన 21 చెట్లను నరికి వేశారు. చెట్ల నరికివేత ఘటనపై అధికారులు విచారణ జరిపారు. మాజీ సర్పంచ్ డోలే సురేష్‌పై అటవీ అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో మాజీ సర్పంచ్ సురేష్ అనుమతి లేకుండా చెట్లునరికి వేయించినట్లు తేలింది. ఈ మేరకు బెల్లంపల్లి ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్ ఘటన పై జరిపిన విచారణలో ఇరవై ఒక్క చెట్లు నరికివేతకు గురైనట్లు నిర్ధారించారు. మాజీ సర్పంచ్ సురేష్‌కు ఫైన్ విధించినట్లు ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్ తెలిపారు.

## 27న భవిష్యనిధి అవగాహన

**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

అసిస్టెంట్ పి.ఎఫ్. కమిషనర్ ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఆధ్వర్యంలో 27న జిల్లా అవగాహన శిబిరం, ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అసిస్టెంట్ పి.ఎఫ్. కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీన ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ సెలవు దినం అయినట్లయితే తదుపరి పని దినంలో నిర్వహించడం జరుగుతుందని, నిర్మల్ జిల్లా కార్యాలయం పరిధిలోకి వచ్చే మంచిర్యాల, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్‌లోని ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ కంపెనీ సమావేశ మందిరంలో ఉదయం 9నుండి సాయంత్రం 5.45 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాచార మార్పిడి నెట్వర్క్‌గా పని చేస్తుందని, సభ్యులు తమ ఫిర్యాదులను జిల్లా కార్యాలయ ఈ-మెయిల్ do.nirmal@epfindia.gov.inకు పంపించవచ్చని తెలిపారు.

## అర్హత గల ప్రతి ఒక్కరికి పరిహారం

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్ధేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

బాసర ట్రిపుల్ ఐటీలో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ బాసర ఆర్జికెటియు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్సిటీలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్జికెటియులో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, వర్సిటీ అభివృద్ధి, మరమ్మత్తుల పనులన్నీ పూర్తి చేయాలని తెలిపారు. వర్సిటీ ప్రాంగణంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగించి పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్సిటీలో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో కమిటీలు ఏర్పాటు చేసి భోజన మెనూలో వారి సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్సిటీలో చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. ఇప్పుడు ఉన్న డిజిటల్ లైబ్రరీలకు



అనుగుణంగా మరికొన్ని డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రంథాలయంలో సీటింగ్ సామర్థ్యాన్ని పెంచి, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి సౌకర్యంగా పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు సరిపడినన్ని సమకూర్చుకోవాలన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. దశలవారీగా విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తూ, సోలార్ విద్యుత్ వైపునకు మళ్లాలన్నారు. వర్సిటీ విద్యార్థులచే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బాసర ఆర్జికెటియు కార్యాలయ పర్యవేక్షకులు ప్రొఫెసర్ రణధీర్, బైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంక్షేమానికి చర్యలు

**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తంనాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల పోస్ట్మెట్రిక్ బాలికల వసతి గృహాలలో జిల్లా రవాణాశాఖ అధికారి సంతోష్కుమార్‌తో కలిసి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, డైట్ చార్జీలు పెంచి నూతన మెను అమలు చేస్తూ పోషక విలువలు గల ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి విద్యార్థులకు వేడినీటి కొరకు 2 గీజర్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి, ఎబిసిడబ్ల్యుఓ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆడెల్లి ఆలయంలో జంతుబలి నిషేధం

**సారంగాపూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అడెల్లి శ్రీ మహా పోచమ్మ దేవస్థానం వద్ద ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జంతుబలి మేకలు, గొర్లు, కోళ్లుబికోయడాన్ని నిషేధించడం జరిగినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రమేష్ తెలిపారు. ఈ అసౌకర్యాన్ని భక్తులు గమనించగలరని పేర్కొన్నారు.





## అర్హత గల ప్రతీ ఒక్కరికి
# సంక్షేమ పథకాల అమలు

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు వార్డు, గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని17,18 వార్డులలో నిర్వహించిన వార్డు సభలలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చుని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చుని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయయోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే-అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామ సభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కొడుకు ఇంటి పన్ను కట్టకపోతే
# పింఛన్ ఆపడం అన్యాయం
### మాజీ మంత్రి హరీశ్ రావు సీరియస్



**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
కొడుకు ఇంటి పన్ను కట్టకపోతే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషమని మాజీ మంత్రి హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్ వేదికగా అధికారుల తీరును తప్పుబట్టారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయని సీరియస్ అయ్యారు. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ప్రతి నెలా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు వచ్చే రూ. 2వేల పింఛన్‌ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఒక వైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ, మరో వైపు చేతికందిన పింఛన్‌ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయమన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలని, ఇంటి పన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాల్వాయి



**సిర్పూర్ (టి), జనవరి 23 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్(టి)మండలం గోవింద్‌పూర్, లక్ష్మీపూర్ గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు. సిర్పూర్ మండలం గోవింద్ పూర్ గ్రామంలో సిసి రోడ్డు, లక్ష్మీపూర్ గ్రామంలో గురువారం సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు చనకపురే లావణ్య, సత్తన్న, నాని, గురుదాస్, అశోక్, విలాస్, అశోక్ ఆర్య, మహేష్, శేఖర్, మనోజ్, బాపు, సాయి, సతీష్, విశ్వనాథ్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భేటీ బచావో - బేటీ పడావో 10 @ సంవత్సరాలు
### బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
గురువారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ, మహిళా సాధికారత కేంద్రం (మిషన్‌శక్తి) బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలను ఈనెల 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఆడపిల్లల ప్రాముఖ్యత తెలియజేస్తూ ఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించాలన్నారు. గర్భస శిశు లింగ నిర్ధారణ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ లింగ సమానత్వం, ఆడపిల్లల చదువు ను ప్రోత్సహించాలని తెలిపారు. పాఠశాలలు కళాశాలలు మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళ సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా చింతలమనేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు కళాబృందం ద్వారా విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తల్లితండ్రులకు తెలపాలని సిఐ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌటాల సిఐ రమేష్, కళాబృందం సభ్యులు రాంచందర్, రోహిత్,చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# దరఖాస్తులను పరిశీలించి తీసుకోవాలి
### అధికారులు గ్రామసభలను ఓపికగా నిర్వహించాలి - ప్రజాపాలన గ్రామ సభలను కలెక్టర్ రాజర్షి షా



**బజార్‌హత్నూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
దరఖాస్తులను పరిశీలించి తీసుకోవాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం మండలంలోని జాతర్ల గ్రామంలో కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామ సభలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామ సభల్లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సభల్లో 6 గ్యారెంటీ పథకాల కోసమే కాకుండా ఇంకా వేరే సమస్యల గురించి ఏమైనా దరఖాస్తులు వస్తున్నాయా అని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారులు, గ్రామసభ బృందాలు గ్రామసభలను ఓపికగా నిర్వహించాలని, ప్రజలకు ఆయా పథకాలపై ఉన్న అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాలని బాధ్యతగా పని చేయాలని ఆయన కోరారు. అనంతరం దరఖాస్తుల ప్రక్రియకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభల్లో ఎక్కువగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మోహన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంజాల్ టోల్ ప్లాజా
# ఉద్యోగుల ఆందోళన

**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా గంజాల్ టోల్ ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. 2009 నుంచి కొనసాగుతున్న ఈ టోల్ ప్లాజాలో ఉన్న కార్మికులకు 30 శాతం వేతనాలను పెంచి నిబంధనల ప్రకారం తగిన విధంగా ఆదుకోవాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు.

# రేషన్.. పరేషన్..!

- జాబితాలో అర్హులకు దక్కని చోటు
- రేషన్ కార్డుల పేరుతో వసూళ్ల పర్వం
- తప్పుల తడకగా లబ్ధిదారుల జాబితా
- జాబితాలో అర్హులకు దక్కని చోటు
- ఆర్థికంగా ఉన్న వారు, రిటైర్డ్ ఉద్యోగుల పేర్లు
- ప్రశ్నార్థకంగా బైపర్కేషన్ దరఖాస్తులు
- అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు
- ఇది నిరంతర ప్రక్రియ అంటున్న సర్కార్..





**ముథోల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వ నాలుగు సంక్షేమ పథకాల అములులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం ముథోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభ అర్ధాంతరంగా ముగిం చారు. ముథోల్‌లోని రేషన్ కార్డు అర్హుల జాబితాను స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్ చదివి వినిపించారు. రైతు భరోసా అర్హుల జాబితాను వ్యవసాయ విస్తరణ అధికారి చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి పేర్లను ఎంపీడీఓ బి.శివకుమార్ చదివి వినిపించారు. అయితే అధికారులు ఈ నాలుగు పథకాల అర్హుల జాబితాలను గ్రామపంచాయతిలో అందుబాటులో ఉంచుతామని తెలిపి గ్రామసభను అర్ధాంతరంగా ముగించారు. గ్రామస్థులు అయోమయానికి గురిఅయ్యారు. చదువురాని రైతులు అర్హుల జాబితాను చదవకుండా ముగించడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అర్హులైనవారి పేర్లు జాబితాలో లేవని ఆరోపించారు.

**స్థానిక ఎన్నికల లబ్ధి కోసమే ఆరాటం...**
స్థానిక ఎన్నికల లబ్ధికోసమే ప్రత్యేక గ్రామ సభలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరులో 2016 నుండి 2024 సంవత్సరం మధ్య మీసేవలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే రేషన్ కార్డు మంజూరు చేయడం అన్యాయమని, అర్హత కలిగిన వారికి రేషన్ కార్డు లబ్ధిదారులందరికి రేషన్ కార్డు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ధర్నాను చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో 1600 ఇల్లులు వచ్చాయని స్థానిక ఎన్నికల నేపథ్యంలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో రైతు బంధు, రైతు భీమా, రైతు రుణ మాఫీ కాలేదని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవరకు బిజెపి పార్టీ ప్రజల వెన్నుగా ఉంటుందని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో మంజూరైన ఇండ్లను ఇప్పుడే కట్టుకుంటామని పలువురు అనడంతో అర్ధతరంగా గ్రామసభను ముగించారు. రేషన్ కార్డ్ కోసం ప్రతిఒక్కరు వందల రూపాయలు ఖర్చుపెట్టి తహసీల్దార్, గ్రామాపంచాయతి కార్యాలయాల చుట్టూ తీరిగారని అన్నారు. సర్వే చేసిన దానిలో ప్రభుత్వం చిత్తశుద్ధితో అర్హులను ఎంపిక చేయాలని అన్నారు. పార్టీలు వేరైనా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. జంబుల ప్రసాద్, సపటోళ్ల పోతన్న, సాయినాథ్, పలువురు నాయకులు వున్నారు.

**సంక్షేమ పథకాల లబ్ధి కోసమే ప్రత్యేక గ్రామసభ : కాంగ్రెస్ నాయకులు**
సంక్షేమ పథకాల లబ్ధికోసమే ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారని ముథోల్ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి యజుద్దీన్ పేర్కొన్నారు. రేషన్ కార్డుల ఎంపిక వంద శాతం పూర్తయిందని, రైతు బీమా, రైతు భరోసా పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో లబ్ది చేకూరుతుందని అన్నారు. అధికారులు సభలో 3500 ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేశామని 1617 అర్హులను ఎంపిక చేశారని అనడంతో కొందరు నాయకులు గ్రామస్థులను అన్ని ఇండ్లు వచ్చాయని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశం అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో గ్రామప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుతుందని పేర్కొన్నారు. వీరి వెంట ఇమ్రాన్ ఖాన్, శమీమ్, కాంగ్రెస్ నాయకులు వున్నారు.

**అర్హత కలిగిన వారికి న్యాయం చేయాలి..**
అర్హత కలిగిన పేదవారికి న్యాయం చేయాలని లబ్ధిదారులు గ్రామసభలో అధికారులకు విన్నవించారు. ఇందిరమ్మ ఇల్లు కోసం పలు సార్లు దరఖాస్తు చేసుకున్నామని, కాని ఇప్పటివరకు ఏ జాబితాలో పేర్లు రాలేవని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఉన్నవారి పేర్లు జాబితాలో ఉన్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి రాజకీయ పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, న్యాయం చేకూర్చాలని గ్రామస్థులు కోరారు.

# హరిచంద్ గురుచంద్ మహా ఉత్సవ్

**కాగజ్‌నగర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఇస్గాం విలేజ్ నెంబర్ వన్ వినయ్ బిస్వాస్ నివాసంలో హరిచంద్ గురుచంద్ మహా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవ్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాళిదాస్ ముజేందర్, అమిత్ విశ్వాస్, రాకేష్ రాయి రన్వీర్ విశ్వాస్ సూరజ్ పాల్గొన్నారు.



# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



**ముథోల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల్లో విద్య సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు. ముథోల్ మండలంలోని చింత కుంట ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ఉపాధ్యాయులు-విద్యార్థుల హాజరును పర్యవేక్షించారు. అదేవిధంగా విద్యార్థులతో పాటు క్రింద కూర్చొని విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థు లకు అభ్యసన సామర్థ్యాలను చక్కగా వచ్చే విధంగా బోధన చేయాలని సూచించారు. ప్రతి పాఠ్యాంశంపై పరీక్ష నిర్వ హించి విద్యార్థుల ప్రతిభను బయట తియ్యాలన్నారు. మధ్యాహ్న భోజనము చక్కగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు డ్రాప్ లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట ప్రధాన ఉపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# బాలికలు ఎదగాలి.. చదవాలి

## సీనియర్ సివిల్ జడ్జి రాధిక

**సారంగాపూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
బాలికలు ఎదగాలి చదవాలని నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు. గురువారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మండలంలోని స్వర్ణ ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. సమాజంలో ఆడపిల్లలు ఎదుకుంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించారు. బాలికలు ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాలికలకు సమాన అవకాశాలతో పాటు వారి హక్కులను భంగం కలగకుండా రక్షణ అందిరి బాధ్యత అన్నారు. ముందుగా పాఠశాల అంతా కలియతిరిగి, తరగతి గదులు, స్టాక్ రూమ్, వంట గది, భోజన శాలను పరిశీలించారు. బాలికల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఉపాధ్యాయ సిబ్బందికి పలు సూచించారు అనంతరం బాలికలతో కలసి భోజనం చేశారు. ఉపాధ్యాయ బృందం న్యాయమూర్తిని సన్మానించారు.




# రైతు కుటుంబాలకు బీమా చెక్కు అందజేత



**ముథోల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ముథోల్‌లోని ప్రాథమిక సహకార సంఘం బ్యాంక్‌లో పంట రుణాలు పొందిన రైతులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబసభ్యులకు బీమా చెక్కులను గురువారం అందజేసినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. మండలంలోని విట్టోలి గ్రామనికి చెందిన లింగరావు,అష్టా గ్రామానికి చెందిన పోశెట్టి రైతులు పంట రుణాలు తీసుకున్నరూ రైతులు రుణం పొందేటప్పుడు రూ.803తో ఎల్ఐసీ బీమా చేశారు. రైతులు చనిపోవడంతో నామిని ఉన్నవారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చెక్కులు అందజేశారు ఈ కార్యక్ర మంలో సంఘ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, అసిస్టెంట్ రిజిస్టర్ జగదీష్, మేనేజర్ రిచారాణి, డైరెక్టర్ గోపి పటేల్, సుదర్శన్ దర్మపూరి పద్మా,సాయిరాం తదితరులున్నారు.

# పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

**ముథోల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.10వేల విలువగల సౌండ్ సిస్టంను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీత, ఉపాధ్యాయ బృందం పి.కవిత, అంజుమ్ పర్వీన్, స్వర్ణలత, కొక్కుల గంగాధర్, షాహిదా పర్వీన్, కవిత, పాఠశాలకు సహకరించి సౌండ్ సిస్టం అందించినందుకు దాత శ్రీధర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# ఖోఖో ఆడుతుండగా తీవ్ర విషాదం

## ఒక్కసారిగా కుప్పకూలిపోయిన తొమ్మిదో తరగతి విద్యార్థి

**నార్నూర్ (ఆదిలాబాద్), జనవరి 23 (ప్రభాత సమాచారం)**
గుండెపోటు.. ప్రస్తుతం అన్ని వయసుల వారిని హడలెత్తిస్తోంది. చిన్న పిల్లలు సైతం గెండెపోటుతో మరణిస్తున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఉన్నట్టుండి వస్తున్న ఈ గుండె పోటుకు కారణం ఏంటో తెలియక వైద్యులు సైతం తల లు పట్టుకుంటున్నారు. ఇంతలోనే గురువారం తాజాగా ఇటువంటి ఘటనే మరొకటి చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ జడ్పీ పాఠశాలలో ఖోఖో ఆడుతూ తొమ్మిదో తరగతి విద్యార్థి కుప్పకూలిపోయాడు.. అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో తోటి విద్యార్థులు కన్నీమున్నీరయ్యారు. కొద్దిసేపటి వరకు తమతో ఉత్సాహంగా కలిసి ఆడిన తమ స్నేహితుడు ఇక లేడన్న విషయాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. వివరాల్లోకి వెళితే.. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో ఖోఖో కూడా నిర్వహించారు. ఈ ఆటలో అందరితో పాటు బన్నీ కూడా పాల్గొన్నాడు. అంతా సాఫీగా సాగుతుండగా ఒక్కసారిగా బన్నీ కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు వెళ్లి చూసే సరికి బన్నీకి స్పృహలేదు. విషయం తెలిసిన పాఠశాల సిబ్బంది బన్నీని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ బన్నీని పరిశీలించిన వైద్యులు.. బాలుడికి గుండెపోటు వచ్చిందని, అప్పటికే మరణించాడని స్పష్టం చేశారు. అంతేకాకుండా బన్నీకి గతంలో కూడా ఒకసారి గుండెపోటు వచ్చిందని, కాగా అతడికి స్టంట్ కూడా వేసినట్లు వైద్యులు చెప్పారు.







## లిస్టులో మా పేరు ఉందా..?

**ఉట్నూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇతర పథకాలలో గ్రామ పంచాయతీలలో అర్హులైన లబ్దిదారుల జాబితాను అతికించారు. ఈ జాబితాలో పేర్లు ఉన్నాయో లేవో నని ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇందుకు నిదర్శనమే ఈ ఫోటో. శుక్రవారం గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించనున్న సందర్భంగా ప్రజలు ఆయా పథకాలకు అర్హులుగా ఉన్నామో లేదోనని రాత్రిళ్ళు సైతం పంచాయతీకి చేరుకుని మొబైల్ ఫోన్ లైట్ ద్వారా తమ పేర్లను చూసుకుంటున్నారు.

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి
## వినతి పత్రం అందజేత



**మందమర్రి, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపాలిటీ ఎలక్షన్ జరపాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. సాధన కమిటీ సభ్యులు ఎన్నికలు నిర్వహించాల్సిన ఆవశ్యకతను బండి సంజయ్‌కు సమగ్రంగా వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన పార్లమెంటులో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## పేద కుటుంబాలకు చేయూత



**దండేపల్లి, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలం మామిడిపల్లిలో ఇటీవల మృతి చెందిన నిరుపేదలు సుద్దాల రాములు, జిల్లపల్లి శ్రీనివాస్, చందు, లక్ష్మయ్య,లు వివిధ కారణాలతో అనారోగ్యంతో మృతి చెందగా ఒక్కో కుటుంబానికి 5000 వేల రూపాయల చొప్పున 20000 వేల రూపాల ఆర్థిక సహాయాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అందించగా ఇట్టి నగదును గురువారం రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి అందచేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మహేందర్, రమేష్, జీల్లపల్లి బానుచందెర్, రాజన్న, రాజు, రవి, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

### వరికుప్పకు నిప్పంటించిన
## గుర్తుతెలియని దుండగులు

**బెజ్జూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
అందుగులగూడ గ్రామానికి చెందిన కొమరం గంగారాంకు చెందిన వరికు ప్పను గుర్తుతెలియని గుర్తు దుండగులు బుధవారం రాత్రి నిప్పంటించారు. వరి కుప్ప దద్దమైనట్లు బాధితులు తెలిపారు. దీని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు వరి కుప్పను దగ్ధం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఇచ్చోడ మండలం కొకస్ మన్నూర్ ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ రాజర్షి షా



**ఇచ్చోడ, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండలం కొకస్ మన్నూర్ ప్రజాపాలన గ్రామ సభలలో ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పూర్తిచేసుకుని 76వ భారత గణతంత్ర దినోత్సవంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాల అమలుకు 26వ తేదీన ఘనంగా శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. ప్రత్యేక అధికారులు, గ్రామసభ బృందాలు గ్రామసభలను ఓపికగా నిర్వహించాలని, ప్రజలకు ఆయా పథకాలపై ఉన్న అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాలని బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం దరఖాస్తుల ప్రక్రియకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభల్లో ఎక్కువగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. గ్రామస్తులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఈ పథకాలు అందజేయడం జరుగుతుందని, గ్రామ సభలో చదువుతున్న లిస్టులో పేర్లు లేకపోతే అదే రోజు అక్కడే దరఖాస్తులు సమర్పించాలని ఒకవేళ గ్రామ సభలో ఎవరైనా అందుబాటులో లేక దరఖాస్తు చేసుకోకపోతే ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చు కలెక్టర్ రాజర్షి షా గ్రామస్తులకు సూచించారు.



# ప్రజా పాలన కాదు.. నియంత పాలన

### కేశవపట్నం గ్రామన్ని అభివృద్ధి చేస్తా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దౌర్జన్యంగా పాలన కొనసాగిస్తుందని, ప్రజాపాలన కాదు.. నియంత పాలన అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విమర్శించారు. గురువారం ఇచ్చోడ మండలంలోని కేశవ్ పట్నం గ్రామంలో సీసీ, గేర్జం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నాడు కేసీఆర్ హయంలో పల్లెలు పచ్చగా మారితే.. నేడు కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎడారిగా మారుతున్నాయన్నారు. పల్లెల్లో దోమల బెడదతో మలేరియా, విషజ్వరాలతో మంచంపట్టాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో పచ్చదనం– పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చామని, కానీ నేడు అవి పల్లెల్లో కనిపించడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేయడం లేదన్నారు. ఇప్పుడు గ్రామ సభల పేరుతో డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏనుగు కృష్ణ రెడ్డి,మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి,మాజీ సర్పంచులు సంఘం అధ్యక్షులు ముండే పాండురంగ్,ఎంపీటీసీలు గాడ్గే సుభాష్, అల్తప్,వెంకటేష్ మరియూ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు



కార్మికుల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యం - ఆర్టీసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్(తార్నాక ఆస్పత్రి సీఎంవో) శైలజ మూర్తి

**ఆదిలాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ ఉద్యోగుల విధులు ఒత్తిడితో కూడుకున్నావని దాన్ని అధిగమించేలా ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తార్నాక హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ అన్నారు. గురువారం ఆర్డీసీ డిస్పెన్సరీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్ తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తార్నాక ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ శైలజ మాట్లాడుతూ.. ఒత్తిడితో కూడిన ఉద్యోగం ఆర్టీసీదన్నారు. అనేక రకాల వ్యాధులు వచ్చిన విధులు నిర్వహణలో వాటిని పట్టించుకోవడం లేదన్నారు. ఎండీ సజ్జనర్ గతంలో గ్రాండ్ హెల్త్ చాలెంజ్ లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తే అనేక మంది వివిధ వ్యాధులో బాధపడుతున్నట్టు తెలిసిందన్నారు. కొందరికి స్టంట్, సర్జరీ కూడా చేశామని తెలిపారు. అంతే కాకుండా సీడీఈ క్యాటగిరిని ఏర్పాటు చేసి అందులో ఉన్న వారికి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నామన్నారు. దీని కోసం డిపోల వారిగా ఇద్దరు హెల్త్ వాలంటీర్లను కూడా నియమించామన్నారు. ఉద్యోగులతో పాటు వారి కు టుంబ సభ్యుల ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. అందుకే వారి కోసం వైద్య శిభిరం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి ఆర్ఎం ప్రవీణ్, ప్రణయ్, డిపో మేనేజర్ కల్పన, డిస్పెన్సరీ వైద్యులు కీర్తి. వెల్ఫేర్ బోర్డు సభ్యులు, ఆర్టీసీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తులు తీసుకుని
## విచారణ చేపడతాం
### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**రామకృష్ణాపూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
జాబితాలో పేర్లు లేని వ్యక్తులు ఆందోళన చెందవద్దని, అలాంటి వారి నుంచి దరఖాస్తులు తీసుకొని విచారణ చేపడతామని కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. గురువారం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత ఉన్న వారిని లబ్ధిదారుల జాబితాలో చేరుస్తామని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పారు.

**స్వీకరణ సభలో గందరగోళం..**
క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన కొన్ని వార్డు సభ రసాభాసగా మారింది. 14వ వార్డులో లబ్ధిదారుల ఎంపిక జాబితా మొత్తం ఏకపక్షంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అర్హులకు కాకుండా అనర్హులకే పథకాలు ఎక్కువగా అందేలా ఉన్నాయని మండిపడ్డారు. ఆయా పథకాల్లో అర్హత ఉన్నా లబ్ధిదారుల జాబితాలోపేర్లను చేర్చలేదని మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దరఖాస్తుల స్వీకరణ

**దండేపల్లి, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను అర్హులందరికీ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తహసిల్దార్ సంధ్యారాణి. ఏవో అంజిత్ కుమార్. ఏఈవో సృజన్య పంచాయతీ సెక్రటరీ శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం దండేపల్లి మండలంలోని పలు గ్రామాలతో పాటు మేదరిపేట గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో రాజేష్. మాజీ ఎంపీటీసీ నవీన్, రాజారావు, మాజీ ఉప సర్పంచ్ రమేష్. వినోద్. జీవన్. హరీష్. బిట్టు. లింగన్న. దేవుని లింగన్న. నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కవ్వాల్ అడవులను సందర్శించిన విద్యార్థులు

**జన్నారం, జనవరి 23 (ప్రభాత సమాచారం)** అడవుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని జన్నారం ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్ఓ సుష్మారావు అన్నారు. గురువారం డీఎస్సీ ఫారెస్ట్రీ సెకండియర్ హైదరాబాద్ అకాడమీ విద్యార్థులు కవ్వాల్ టైగర్ జోన్ అడవిలో శిక్షణలో భాగంగా రావడంతో వారికి అవగాహన కల్పించారు. జంతు, అడవుల సంరక్షణ, మొక్కల పెంపకంపై వారికి అవగాహన కల్పించారు. డీఆర్ఓ తిరుపతి, అటవీ అధికారులు, శిక్షణ విద్యార్థులు ఉన్నారు.

## ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు

### న్యాయమూర్తి ఎంవీ రమేష్

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)** ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని జిల్లా సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సబ్‌జైల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. పొని కాఆవేశం నేరాలకు పాల్పడిన జైల్ పాలైయి జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులను అనేక ఇబ్బందులకు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. గత నేర చరిత్రను మరిచి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలి సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ యువరాజ పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనల తనిఖీ



**ముథోల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రమైన ముథోల్‌లోని భైంసా–బాసర రహదారిలోగురువారం ముథోల్ సిఐ మల్లేష్ నేతృత్వంలో ఎస్సై సంజీవ్ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనం ను క్షుణ్ణంగా సంబంధిత పత్రాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం సంబంధించిన పత్రాలు కలిగిఉండాలని పేర్కొన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా విద్యార్థి మృతి

**చెన్నూరు, జనవరి 23 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గల సమీకృత మార్కెట్ ఆవరణలో మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన మారగోని ఆదర్శ్ (16) అనే విద్యార్థి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు.. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు మృత దేహాన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక సీఐ తెలిపారు. మృతుడు స్థానిక మైనార్టీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు.

# ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదువుకోవాలి





### పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి
### కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం స్థానిక సోఫి నగర్ సమీపంలోని నిర్మల్ గ్రామీణం, సోన్ కేజీబీవీ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి అభ్యాసం, లక్ష్యాలు, సబ్జెక్ట్ ల వారీగా పాఠాలు బోధించి సూచనలు చేసారు. విద్యార్థులు తమ పాఠాలను సమర్థవంతంగా చదవడం, సమయ పాలన పాటించడం ముఖ్యమని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలు స్పష్టంగా నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. పరీక్షల సమయంలో ఆందోళన లేకుండా, భయపడకుండా విశ్వాసంతో ఉండాలని ప్రోత్సహించారు. గణితం ప్రశ్నలను అడిగి విద్యార్థులతో బోర్డు పై జవాబులను చేయించారు. సబ్జెక్ట్ ల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీల కోఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేక అధికారులు సుజాత, లతాదేవి, తహసీల్దార్ రాజు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కోసమే నాలుగు పథకాలు



### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, జనవరి 23 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 4 పథకాలు పేద ప్రజల కోసమని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లి పట్టణం 31,33 వ వార్డులలో గురువారం జరిగిన వార్డు సభల్లో ఎమ్మెల్యే వినోద్ పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వార్డు సభలో భాగంగా మండలంలోని ఆకనపల్లి లో ఎమ్మెల్యే గడ్డ వినోద్ పర్యటించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గ్రామసభలను పరిప్రజ పాలన శీలించారు. ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు. కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పేర్లనే మార్చేస్తున్నారు..!

**జన్నారం, జనవరి 23 (ప్రభాత సమాచారం)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలలో ప్రవేశపెట్టిన అర్హుల జాబితాలో లబ్ధిదారుల ఇండ్ల పేర్లనే మార్చేసింది. బుధవారం జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ పంచాయతీ గ్రామ సభలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితాలో ఇంటి పేర్లు తప్పుల తడకగా ఉన్నాయి. ఇలా ఉండడంతో వివిధ గ్రామాలలోని అర్హులైన లబ్ధిదారుల పేర్లు జాబితాలో రాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆ పేర్లు ఎవరివో ఎవరికి అర్థం కాని రీతిలో ఉండడంతో లబ్ధిదారులను ఎంపిక చేసే సమయంలో ఆ పేర్లు ఎవరివో తెలియకపోవడంతో అర్హులు నష్టపోయే అవకాశం ఉంది. అధికారులు ఈ విషయంపై చొరవ తీసుకుని లిస్టును సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.





## బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని సాధించాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)** బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని 100 శాతం సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో డీఆర్డీవో దత్తా రాం, ప్రాజెక్టు మేనేజర్ వెంకట్ లతో కలిసి ఏపిఎం, సిసి లతో బ్యాంకు లింకేజీ లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాన్ని ఈ నెల 29లోపు 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు జిల్లా కేంద్రంలోనే ఉండాలని ఆదేశించారు. అనంతరం బ్యాంకు లింకేజీలు, రుణాలు వసూలు పై మండలాల వారీగా సమీక్షించారు. అంతకుముందు తిర్యాణి మండలంలోని సుంగాపూర్ నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా పారదర్శకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం హాస్పిటల్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

## హోరాహోరీగా క్రీడా పోటీలు

**బెల్లంపల్లి, జనవరి 23 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి రైల్వే ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వాలీబాల్, షటిల్, చెస్, క్యారం పోటీలు నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన వాలీ బాల్ కోర్టులో మొదటి మ్యాచ్ నిర్వహించారు. జనవరి 26న పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ రమేష్, జాయింట్ సెక్రెటరీ సాల్మన్ తెలిపారు.

# రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో గురువారం స్వయం సహా యక సంఘాలకు మంజూరైన రూ.25.4 కోట్లు చెక్కును మంచిర్యాల, ఆదిలాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్లు మురళీమనోహర్ రావు, ప్రభుదాస్, డీఆర్డీవో దత్తారా వుతో కలిసి అందించారు. కలెక్టర్ మాట్లాడు తూ వారం రోజులుగా సెర్ప్ సిబ్బంది, వీవోఏ లు, సీసీలు, ఏపీఎంలు అహర్నిశలు శ్రమించి బ్యాంకు లింకేజీ ప్రక్రియ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పోర్తెటి శ్రీదేవికి గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం జిల్లాకే గర్వకారణమన్నారు. ప్రతీ గ్రూపు రూ.20 లక్షల రుణం తీసుకునే స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో రామకృష్ణ, డీఆర్పీలు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.




## వర్క్‌షాప్‌కు రిమ్స్ వైద్యుల బృందం

**ఆదిలాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
డబ్ల్యూహెచ్‌వో ఆదేశాల మేరకు జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో 22, 23 తేదీల్లో నిర్వహించిన వర్క్ షాప్ కు రిమ్స్ వైద్యుల బృందం హాజరైంది. 'గాలి, పరిసరాల నుంచి వ్యాపించే వ్యాధులను నిరోధించడం' అనే అంశంపై సదస్సు జరిగినట్లు వారు తెలిపారు. వర్క్షాప్లో డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పల్మోనాలజీ, మైక్రో బయాలజీ ప్రొఫెసర్లు సందీప్ జాదవ్, పద్మావతి పాలంగె, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఇన్చార్జి నర్సింగ్ ఆఫీసర్ సిమ్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రజకుల బిల్లులు చెల్లించాలి




**ఆదిలాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
రజకుల కరెంట్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న డిమాండ్ చేశారు. పట్టణంలోని దస్నాపూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇస్త్రీపాపు కోల్పోయిన సంటెన్నకు గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ హయాంలో రజకులకు ఉచితంగా ఇస్త్రీ పెట్టెలు, లాండ్రి షాపులకు కరెంట్ ఇచ్చి ప్రోత్సహించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారికి ఇన్సూరెన్స్ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కడదరపు అశోక్, జక్కుల కార్తిక్, మగ్గిడి రమేశ్, కొండూరి అశోక్, పారెల్లి భూమన్న, పోశెట్టి పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు



**చింతలమానేపల్లి, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని లంబడిహెట్టి, రణవెల్లి గ్రామాల్లోని నాటుసారాయి స్థావ రాలపై బుధవారం దాడులు నిర్వహించి (60) లీటర్ల నాటుసారాయిని, నాటుసారాయి తయారీలో వాడే (30) కిలోల బెల్లమును, (10) కిలోల పటికను స్వాధీన పరుచు కొని, (6) పై కేసులు నమోదు చేసి నట్లు కాగజ్ నగర్ ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు 4000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి నట్లు తెలిపారు.. ఎనిమిది మంది నేరస్తులను తహశీల్దార్ మునావర్ షరీఫ్ ముందర బైండోవర్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు లోభానంద్, సురేష్, పి.రాజేశ్వర్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## మందకృష్ణను కలిసిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో ఎస్సీ వర్గీకరణపై నిర్వహించే సమావేశానికి హాజరైన మంద కృష్ణ మాదిగను ముందుగా ఎమ్మెల్యే పాయల శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు.

# జిల్లా కవులకు సాహితీ పురస్కారాలు



**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు కవులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనిసుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గిడుగు జాతీయస్థాయి సాహితీసేవా పురస్కారాలు అందుకునూనారు. గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఎంపిక చేసిన జాతీయ సాహితీ సేవా పురస్కారాలకు నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవులు బొండిడి పురుషోత్తమరావు, బి. వెంకట్ ఎంపికయ్యారు. గురువారం ఫౌండేషన్ అధ్యక్షుడు గిడుగు కాంతికృష్ణ, శంకరం వేదిక అధ్యక్షురాలు ఎలవర్తి ధనలక్ష్మి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టి స్ రాధారాణి, సాహితీవేత్తలు బిక్కి కృష్ణ, గిడుగు రామమూర్తి మనవరాలు సీతా మహాలక్ష్మి చేతుల మీదుగా సాహితీ సేవా పురస్కారాలు స్వీకరిం చారు. నాలుగు దశాబ్దాలుగా బొండడి పురుషోత్త మరావు వచనకవిత్వంలో సాహితీరంగంలో సేవ లందిస్తుండగా, పద్యకవి వెంకట్.. నిర్మల భారతి, తెలంగాణ రచయితల వేదికల ద్వారా సాహితీ సేవ చేస్తున్నారు. సాహితీ రంగంలో గేయం, కథ, వ్యాసం, వచన కవిత్వం తదితర ప్రక్రియల ద్వారా సమా జానికి పలురకాల సందేశాలు ఇస్తున్నారు. జిల్లా కవులు జాతీయస్థాయి పురస్కారాలను పొందడంపై జిల్లాకు చెందిన కవులు, సాహితీవేత్తలు తోడిశెట్టి పరమేశ్వర్, నేరెళ్ల హనుమంతు, శంకర్, చక్రధారి, రాములు, కృష్ణంరాజు, మురళీధర్ శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ ప్లాంటు నిర్మాణం వద్దని ఆందోళన



**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
రామగుండంలోని ఎన్టీపీసీలో 2,400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం వల్ల మంచిర్యాల ప్రాంతంలో పర్యావరణం దెబ్బతింటుందని, నిర్మాణం చేపట్టొద్దని స్వచ్ఛంద పౌరసేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మంచిర్యాల ప్రాంతంలో వాయు కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, కొత్తగా విద్యుత్ ప్లాంటుతో కాలుష్యం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో దాదాపుగా 20 కిలోమీటర్ల పరిధిలోనే ఏడు ఓపెన్కాస్టులు ఉన్నాయని, విద్యుత్ ప్లాంట్లు, సిరామిక్స్ పరిశ్రమలు ఉన్నాయని అన్నారు. ఎన్టీపీసీలో మరో యూనిట్ కోసం ఈ నెల 28న ప్రభుత్వం చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్త దహెగాం ఉమామహేశ్వరావు, స్వచ్ఛంద పౌరసేవ సంస్థ అధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి తులా మధుసూదన్ రావు, ఉపాధ్యక్షుడు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రదీప్, సంస్థ సభ్యులు రాధేశ్యాం, కై లాసం, తిరుపతి, రామచంద్రారెడ్డి, న్యాయవాదులు కర్రె లచ్చన్న, సందాని పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులకు న్యాయం చేయాలి



**జన్నారం, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలకు సంబంధించి గ్రామ సభల్లో ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా అన్ని అర్హతలు ఉన్న గల్ఫ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ గల్ఫ్ సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలెడ భూమన్న అన్నారు., వలస వెళ్లిన గల్ఫ్ కార్మికులకు నష్టం కలిగించే వద్దని అధికారులను ప్రభుత్వానికి కోరుతున్నామన్నారు దేశానికి రాష్ట్రానికి విలువైన విదేశీ కరెన్సీని అందిస్తూ దేశాన్నికి రక్షణ కవచ్చంగా వున్న మా గల్ఫ్ కార్మికులు లన్నారు అయితే, వలస కారణంగా గ్రామాలలో వారి పేర్లు ప్రభుత్వ డేటాలో లేకుండా పోవడంతో ఇల్లు, రేషన్ కార్డులు, మరియు ఇతర సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కోల్పోతున్నారు అని రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాల్లో అవకాశం కలిపించాలని వారు అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ఆవేదన ఏమనగా గల్ఫ్ కార్మికులకు ఈ పథకాలలో ప్రత్యేక మినహాయింపు కల్పించాలి. వారి వలస జీవితం కారణంగా వారికి వచ్చే నష్టాలను పూడ్చడానికి ప్రత్యేకమైన ఆడిట్ నిర్వహించాలి. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో గల్ఫ్ కార్మికులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూన్నాం అని వారు అన్నారు.

# వర్గీకరణ సాధనే లక్ష్యం

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ**
**వేల గొంతులు, లక్ష, డప్పులు'ను**
**జయవంతం చేయాలని పిలుపు**



**ఆదిలాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**
ఎస్సీ వర్గీకరణ సాధనే మాదిగల అంతిమ లక్ష్యమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఇందుకోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన 'వేల గొంతులు, లక్ష డప్పులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి నేతాజీ చౌక్, వినాయక్ చౌక్ మీదుగా ఎస్టీయూ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్టీయూ భవన్లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు దేశంలోని అన్ని పార్టీలు మద్దతునిచ్చాయని, 59 ఎస్సీ కులాల్లో 58 కులాలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా బలంగా ఉన్న కొందరు స్వార్థ మాలలే వర్గీకరణను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 15 శాతం రిజర్వేషన్లో నాలుగు శాతం పొందాల్సిన మాలలు 12 శాతం పొందుతున్నారని, 10 శాతం పొందాల్సిన మాదిగలు మూడు శాతం మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు వేసిన మూడు కమిషన్లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నివేదిక ఇచ్చాయన్నారు. తాజాగా సుప్రీంకోర్టు కూడా అనుకూలమైన తీర్పునిచ్చిందని, పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే వర్గీకరణను అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. మాదిగల మద్దతుతోనే రేవంత్రెడ్డి రాజకీయంగా బలపడ్డారని, వర్గీకరణను అమలు చేయకుండా కమిషన్లు, కమిటీల పేరిట కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణ చేయకుండా మాదిగ బిడ్డలకు అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ లో మాలల అధిపత్యం ఉందని తెలిపారు. వారు సీఎంను కూడా శాసిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కేంద్రం అఫిడవిట్ ఇవ్వడంతోనే తమకు న్యాయం జరిగిందని, తన జాతిని గెలిపించుకోవడమే లక్ష్యమని పేర్కొన్నారు. వర్గీకరణ సాధించేదాకా తమ పోరాటం ఆపేదిలేదని స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బుర్రి సతీశ్, నాయకులు కూడాల స్వామి, కాంబ్లే బాలాజీ, జిల్లపెల్లి నవీన్, బర్కుంటి సుభాష్, మెడిపల్లి మనోజ్, గైక్వాడ్ సూర్యకాంత్, గుర్రాల ఆశన్న, బీజేపీ నాయకుడు పాయల్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోబా మహాపూజకు సర్వం సిద్ధం



- నేడు పవిత్ర గంగాజలంతో మర్రి చెట్టు వద్దకు చేరుకొనున్న మెస్రం వంశస్తులు
- ఏర్పాట్లు ముమ్మరం చేసిన అధికారులు
- 28న నాగోబా జాతర ప్రారంభం
- గాది (చర్చావేదిక)కి శుద్ధిపూజలు

**ఇంద్రవెల్లి, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కేస్లాపూర్ గ్రామ పొలిమేరలో నూతనంగా నిర్మించిన గాది (చర్చావేదిక)కు గురువారం సాయంత్రం మెస్రం వంశ పెద్దలు శుద్ధి పూజలు నిర్వహించారు. ముందుగా వారు నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ ఆధ్వర్యంలో పవిత్రమైన కోనేరు నుంచి పవిత్ర జలం తెచ్చి గాదిని శుద్ధి చేశారు. అనంతరం కటోడ (పూజారి) మెస్రం కోసేరావ్ చేతుల మీదుగా చర్చావేదికకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మెస్రం చిన్నుపటేల్, దాదారావ్, దేవ్వ్, జంగుపటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 28న మెస్రం వంశీయుల మహా పూజలతో ప్రారంభించనున్న మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మెస్రం వంశీయులు సన్నద్ధమవుతున్నారు. ఈ నెల 17న పవిత్ర గంగా జలం సేకరించిన వారు 24న కేస్లాపూర్ గ్రామ పొలిమేరలోని మర్రి చెట్టుకు చేరనుండటంతో అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగోబా ఆలయాభివృద్ధికి రూ.3.60కోట్లతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇటీవల సీఎస్ శాంతికుమారిని కలిసి నిధుల కోసం విన్నవించారు. నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు దేవాదాయశాఖ ఈవో రాజమౌళి తెలిపారు.

**నేడు మర్రి చెట్టు వద్దకు..**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గోదావరి హస్తిన మడుగు నుంచి సేకరించిన పవిత్ర గంగాజలంతో మెస్రం వంశీయులు శుక్రవారం తెల్లవారుజామున ఇంద్రవెల్లిలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. రాత్రి కేస్లాపూర్ గ్రామ సమీపంలోని మర్రి చెట్టు వద్దకు చేరుకుంటారు. ఈ నెల 25, 26, 27 వరకు సంప్రదాయ పూజలు నిర్వహిస్తారు. మెస్రం వంశంలో మరణించిన పెద్దల పేర్లతో తూమ్ పూజలు చేయనున్నారు. ఈ నెల 28న రాత్రి పుష్యమాస అమవాస్యను పురస్కరించుకుని మెస్రం వంశీయులు మహాపూజలతో నాగోబా జాతరను ప్రారంభించనున్నారు. జనవరి 31న దర్బార్ నిర్వహించనున్నట్లు ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ తెలిపారు.



## భారతీయ వాయుసేనలో యువకులకు అవకాశం

**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

భారతీయ వాయుసేనలో యువకులు అధిక సంఖ్యలో చేరాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వైమానిక దళ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతీయ వాయుసేనలో అగ్ని వీర్ వాయు పోస్టులను భర్తీ చేయనున్నందున అర్హులైన యువకులు ఎక్కువ సంఖ్యలో చేరాలని సూచించారు. కేరళలోని ఎర్నాకుళంలో జరగబోవు రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈనెల 27వ తేదీతో దరఖాస్తుల గడువు ముగుస్తుందన్నారు. ఉద్యోగాలకు సంబంధించిన అర్హతలు, మరిన్ని వివరాల కోసం www.airmenselection.cdac.in, agnipathvayu.cdac.in వెబ్ సైట్‌లను సందర్శించాలని తెలిపారు. ఈ సమావేశంలో వింగ్ కమాండర్ గురుప్రీత్ అట్వాల్, ఇతర వైమానికదళ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిమాండ్‌లు పరిష్కరించకుంటే సమ్మె కొనసాగిస్తాం

**శ్రీరాంపూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఓబీ సంస్థ జే వీఆర్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మె కొనసాగిస్తామని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అధికారులకు స్పష్టం చేశా రు. గురువారం జేఏసీ నాయకులు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ బ్రహ్మాజీని కలిసి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశా రు. భూ నిర్వాసితులు, స్థానికులకు ఓబీ పనుల్లో 80శాతం ఉద్యోగాలు కల్పించాలని పేర్కొన్నారు. జేఏసీ నాయకులు అఫ్రోజ్ ఖాన్, దొడ్డిపట్ల రవీందర్, కొండపర్తి శంకర్, రాజేష్, అగ్గు మల్లేష్, అన్నం ప్రశాంత్, మాసు ప్రసాద్ పాల్గొన్నారు.

## వండర్ బుక్‌లో జిల్లా వాసికి చోటు

**ఆదిలాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రానికి చెందిన యోగా గురువు విఠల్రెడ్డి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో వండర్ ఆఫ్ రికార్డ్స్ ప్రతి నిధులు నరేందర్ గౌడ్, అరుణ్ కుమార్ రికార్డు నమోదు పత్రాలను అందించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 28 నిమిషాల్లో 125 రౌండ్లు సూర్యనమస్కారాలు చేసి విఠల్ రెడ్డి అంతర్జాతీయ రికార్డు సాధించినట్లు తెలిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రఫీ పాల్గొన్నారు.

# అర్హులకే పథకాలు అమలు: ఎంపీడీవో కాంతారావు

**సారంగాపూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

అర్హులకే పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో కాంతారావు,ప్రత్యేక అధికారి అజీజ్ ఖాన్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వం అమలు చేయి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలు లబ్దిదారుల జాబితాను చదివి వినిపించారు. లబ్దిదారుల జాబితాలో పేరు లేనివారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు మీరు చదివిన జాబితాలో ఇండ్లు లేనివారి పేర్లు లేవని అధికారులను నిలదీశారు. మరోసారి సర్వే చేసి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పంచిన అధికారులు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి, పరిశించి అర్హులకు ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుతుందని అధికారులు తెలపడంతో గ్రామస్థులు చాలా మంది ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం దాఖస్తులు చేసుకున్నారు. ఏపీఓ లక్ష్మారెడ్డి, ఏఈఓ అరుణ్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ షేకన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

**నిబంధనలు పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలు - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్**

**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

నియమ నిబంధనలు పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తెలిపారు. జిల్లాలో దినపత్రికలలో ఇంటి పన్ను, పింఛన్‌కు సంబంధించి వచ్చిన వార్తలపై విచారణలో భాగంగా గ్రామస్తులు, సంబంధిత అధికారుల సమక్షంలో విచారించి వార్తకు సంబంధించిన అధికారులు నియమ నిబంధనలను ఉల్లంఘించారని నిర్ధారించి బాధితురాలికి డబ్బులు తిరిగి ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సీఎంకు విద్యార్థుల ఉత్తరాలు

**గుడిహత్నూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

విద్యా సంస్థలలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిరోజు ప్రార్థనలో భాగంగా చదివించాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బడుగు రాజేశ్వర్ మహరాజ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలంలోని పోస్ట్ బాక్స్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి లక్ష పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా మూడు వందల ఉత్తరాలను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్స వం రోజున జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని మరియు అంబేడ్కర్ చిత్రపటాన్ని పెట్టాలన్నారు. ప్రతిరోజు విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్ధనకు బదులు భారత రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞగా చదివించాలని తెలంగాణ ప్రభుత్వానికి ధర్మ సమాజ్ పార్టీ తర పున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. భారత రాజ్యాంగ విలు వలు సమాజానికి తెలియకుండా ఇన్నేళ్లు అగ్రకుల పాల కులు ప్రజలను మోసం చేశారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పగడ్బందీగా అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తార రమేష్, కమిటి సభ్యులు బడుగు జయశిల, రాకేష్ పాల్గొన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్య

**బేల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని షంషాబాద్ గ్రామానికి చెందిన కౌలు రైతు కొడే గోవింద (36) ఆత్మ హత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖరీప్ తాను కౌలుకు తీసుకున్న నాలుగెకరాల్లో పత్తి, కంది సాగు చేశాడు. ఆశించిన మేర దిగుబడి రాలేదు. సాగు కోసం చేసిన రూ.5లక్షల ప్రైవే ట్ అప్పు తీర్చలేక అందోళన చెందాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం కౌలుకు తీసుకున్న పొలంలో పురుగుల మందు తా గాడు. ఆలస్యంగా గమనించిన ఇరుగు పొ రుగు వారు చికిత్స కోసం జిల్లా కేంద్రంలో ని రిమ్స్ కు తరలిస్తుండగా మార్యమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య కవిత, కు మారుడు, కుమార్తె ఉన్నారు. కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్యభారతి తెలిపారు.

## ఎస్పీ చొరవతో ఆచూకీ లభ్యం

**ముథోల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

ఎస్పీ జానకీషర్మిల ఆధ్వర్యంలో బైంసా పట్టణంలో ప్రతీ బుధవారం నిర్వహిస్తున్న ప్రజావాణి సత్ఫలితాలిస్తోంది. కుభీర్ పోలీస్టేషన్ పరిధిలో ఇటీవల ఓ యువకుడు అదృశ్యం కాగా, అతని తల్లిదండ్రులు బు ధవారం బైంసాలో నిర్వహించిన ప్రజావాణిలో ఎస్పీని కలిసి విన్నవించారు. స్పందించిన ఎస్పీ యువకుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలని ఏఎస్పీ అవినాష్ కుమార్ను ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన బృందం సాంకేతిక పరిజ్ఞానంతో మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో యువకుడి ఆచూకీ గుర్తించింది. యువకుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించా రు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన 12 గంటల్లోనే యువకుడి ఆచూకీ లభ్యం కావడంతో యువకుడి తల్లిదండ్రులు హ ర్షం వ్యక్తం చేశారు. యువకుడి ఆచూకీ కనిపెట్టిన కుభీర్ ఎస్సై రవీందర్‌తోపాటు టీం సభ్యులను ఎస్పీ అభినందించారు.

## ఈ నెల 25న మినీ జాబ్మేళా

**మంచిర్యాల, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలోని ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 25వ తేదీ ఉదయం 10.30 గం॥లకు నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పేటిఎం సంస్థలో మంచిర్యాల పరిసర ప్రాంతాలలో పని చేసేందుకు 50 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, 18-35 సం॥వయస్సు, టెన్త్, ఇంటర్ విద్యార్హత కలిగి ఉండి, ఫోన్, బైక్ కలిగిన పురుష అభ్యర్థులు అర్హులన్నారు.



# ఏంటి బెదిరిస్తున్నారా..?

## అభిమానులపై అనుపమ అసహనం

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ సినిమాలోని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది. ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# వర్మకు అంధేరీ కోర్టు షాక్

**మూడు నెలల జైలుశిక్షతోపాటు రూ.3.72 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు**



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అంధేరీ కోర్టు షాక్ ఇచ్చింది. చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీ మూడు నెలల జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా 3.72 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసినట్టుగా తెలుస్తోంది. 2018లో మహేష్ చంద్ర మిశ్రా వేసిన ఈ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. మరి వర్మ దీనిపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి. గత ఏడేళ్లు కోర్టులో వాదనలు జరుగతూనే ఉన్నాయట. కానీ వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది. వర్మ ప్రస్తుతం కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే సత్య రీ రిలీజ్ సందర్భంగా వర్మ రియలైజ్ అయ్యాడు. తాను ఇంత గొప్ప సినిమాల్ని తీశానంటే నమ్మబుద్ధి కావడం లేదని, తనకు పరిశ్రమ ఇచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకోలేదని, మధ్యలో పిచ్చి పిచ్చి చిత్రాలన్నీ చేశానని వర్మ పశ్చాతాప్పడ్డాడు. ఇక తాను మంచి చిత్రాలే తీస్తానని చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలోనే సిండికేట్ అనే ఓ కొత్త మూవీ గురించి ప్రకటించాడు. టైటిల్‌తో పాటుగా సినిమా కాన్సెప్ట్‌ను కూడా పంచుకున్నాడు. క్రైమ్ ఎప్పుడూ అంత కాదని, రూపం మార్చుకుంటుందని, మనుషులే జంతువుల కంటే క్రూరమైన వాళ్లు అనే కాన్సెప్టులతో సిండికేట్ సినిమా ఉంటుందని వర్మ చెప్పుకొచ్చాడు. చూస్తుంటే మళ్లీ సర్కార్, సత్య రేంజ్‌లో మూవీని వర్మ ప్లాన్ చేసినట్టుగా కనిపిస్తోంది. త్వరలోనే సిండికేట్ కాస్ట్ అండ్ క్రూ గురించి ప్రకటిస్తానని వర్మ తెలిపాడు. మరి వర్మ మాటలు ఇప్పుడు నిర్మాతలు నమ్మే స్థితిలో ఉన్నారా? అసలు వర్మ చిత్రాలు అంటే ఆడియెన్స్ చూస్తారా? అన్నది అనుమానమే. గత కొన్నేళ్లుగా పిచ్చి, అడల్ట్, పనికి రాని చిత్రాలు తీస్తూ వర్మ తన ఇమేజ్‌ను తానే సర్వ నాశనం చేసుకున్న సంగతి తెలిసిందే.

# నేను మనీని బ్లాక్‌లో తీసుకోను ..



2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైట్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఆ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పందిస్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలియదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లీయర్‌గా చెప్పుకొచ్చారు.

# ఇంకా హార్డ్‌వర్క్ చేయి



**డైరెక్టర్ రవిపూడికి చిరంజీవి సలహా**

సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మాతలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి ఆ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.



# మరో వెబ్‌సిరిస్‌లో సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

# 'ముద్దు ఇచ్చుకుందాం బేబీ'

## అంటూ రెచ్చిపోయిన యంగ్ బ్యూటీ

టాలీవుడ్ యంగ్ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటిస్తున్న తాజా చిత్రం 'లైలా'. రామ్ నారాయణ్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తుంది. అయితే దీనిని షైన్ స్క్రీన్ పిక్చర్స్, ఎస్ఎమ్‌టీ అర్చన ప్రజెంట్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. అయితే రొమాంటిక్ యాక్షన్ చిత్రంగా రాబోతున్న 'లైలా'లో విశ్వక్ సేన్ అబ్బాయిగా, అమ్మాయిగా రెండు కోణాలున్న పాత్రలో నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోయింది. అయితే ఈ మూవీ ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా థియేటర్స్‌లో విడుదల కానుంది. దీంతో అప్పుడే ప్రమోషన్స్ మొదలెట్టిన మేకర్స్ 'లైలా' నుంచి వరుస అప్డేట్స్ విడుదల చేస్తున్నారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన సెకండ్ సింగిల్ 'ముద్దు ఇచ్చుకుందాం బేబీ' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ఆకాంక్ష బికినీ ధరించి రెచ్చిపోయింది. ఈ పాటకు పూర్ణాచారి సాహిత్యం అందించగా.. ఆదిత్య ఆర్‌కె, ఎంఎం మానసి పాడారు. ప్రస్తుతం ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

Today is National Girl Child Day



## ఆలోచించండి.. ఓ అమ్మానాన్నా..!

# వెలుగు దివ్వెలు

■ అన్ని రంగాల్లోనూ అతివల ముందంజ ■ బేరీజు వేసుకోండి మార్పును కోరుకోండి ■ నాకో బంగారు జీవితం ఇవ్వండి..

■ ఆడా, మగా అని చూడొద్దు ■ మీ స్వార్థానికి నన్ను బలి చేయకండి.. ■ ఓ ఆడపిల్ల ఆక్రందన.. ■ నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**మగవారితో సమానంగా ఆడవారు పని చేస్తారు.. ఇంకా ఎక్కువే చేసే వారూ లేక పోలేరు.. ఇక్కడా అక్కడా అన్న బేధం లేకుండా ఎక్కడైనా మహిళలు రాణిస్తున్నారు. విద్యార్థి దశ నుంచి చూసినా ఫలితాల్లో బాలికలదే పై చేయి.. ప్రతిభలో, సాహసంలో, ధీరత్వంలో, రాజకీయాల్లో, ఉద్యోగాల్లో ఒక్కటేంటి చెప్పుకుంటూ పోతే బోలెడన్ని రంగాల్లో అతివలు అగ్రగామిగా నిలుస్తున్నారు. అయినా ఎందుకో ఆడపిల్ల పుట్టగానే అయ్యో అంటున్నారు.. పుట్టిన వెంటనే కట్నం లెక్కలు కడుతున్నారు.. గర్భంలో ఉన్న శిశువు ఆడా-మగా అని తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వద్దన్నా కొందరు ఆ నిర్ధరణ పరీక్షలు చేయిస్తున్నారు. అయితే వివక్షలో కొద్దికొద్దిగా మార్పు వస్తోంది.. ఇంకా రావాల్సిన అవసరముంది.. నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఈ అవశ్యకతను వివరిస్తూ 'ప్రభాతసమాచారం' ప్రత్యేక కథనం**

నేను ఆడపిల్లను.. నేటి తరం అమ్మాయిని. వంటింటి సంకెళ్లు తెంచుకుని అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న అతివను. పురుషులకు ఏ మాత్రం తీసిపోకుండా ముందుకెళ్తున్న మగువను.. అక్కగా.. చెల్లిగా, భార్యగా, తల్లిగా, ఉద్యోగినిగా, నాయకురాలిగా ఎన్నో రకాల బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తున్న ధీర వనితను. అయినా నాపై వివక్ష చూపుతూనే ఉన్నారు.. కొందరు ఆడపిల్ల అని తెలియగానే కడుపులోనే కాలరాస్తున్నారు. మరికొందరు పురిట్లోనే ఉసురు తీస్తున్నారు.. లేదంటే పొత్తిళ్ల నుంచే వేరు చేసి, చెత్త కుప్పల పాలుజేస్తున్నారు.. బుడిబుడి అడుగుల నుంచే మా కాళ్లకు బంధనాలు వేస్తున్నారు. సీతాకోక చిలుకల్లా విహరించాల్సిన మమ్మల్ని ఆంక్షలతో బంధీలను చేస్తున్నారు.. చదువులోనూ పనిలోనూ అడ్డుపడుతున్నారు. మెట్టింటా అదనపు కట్నం కోసం నరకం చూపుతున్నారు. అవకాశం దొరికితే చాలు ఎంతకైనా బరితెగిస్తున్నారు. మా ఆశలను అడియాశలు చేస్తున్నారు. నేను ఎంతో ఎత్తుకు ఎదిగిన. ఒకప్పుడు ఇంటికే పరిమితమైనా.. ఇప్పుడు అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న.. మమతా బెనర్జీ, మాయావతి, నిర్మలా సీతారామన్, తెలంగాణ నుంచి కల్వకుంట్ల కవిత, ఆదిలాబాద్ జిల్లా నుంచి రేఖానాయక్, కోవలక్ష్మి ఇలా ఎందరో రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇంద్రనూయి, చందా కొచ్చర్, నీతా అంబానీ, ప్రీతా రెడ్డి లాంటి వారు వ్యాపార, వాణిజ్య రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. మిథాలీరాజ్, సానియా, సైనా నెహ్వాల్, సింధు, దీపా కర్మాకర్, హారిక జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణిస్తున్నారు. చిత్ర సినీ-సంగీత ప్రపంచంలో గాయకులుగా మెరిసిపోతున్నారు. మరెంతో మంది పైలెట్లుగా ఆకాశంలో విహరిస్తున్నారు. ఇంకా దేశ రక్షణ రంగంలో చేరి, స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ప్రజారక్షణలోనూ కీలకమైన పోలీస్ శాఖల్లో సేవలందిస్తున్నారు. ఇలా ఎందరో వివిధ రంగాల్లో సత్తాచాటుతున్నా... ఆడపిల్లలపై సమాజంలో నేటికీ వివక్ష చూపుతూనే ఉన్నారు.

ఎంత చదవువుకున్నోళ్లయినా, చదుకోనోళ్లయినా ఆడపిల్లను కనేందుకు ఎనకాముందైతున్నరు.. కొడుకే కావాలనే ఆశతో ఆడపిల్లను బలిచేస్తున్నారు. మొదటిసారి కాన్పు అయినా, రెండోసారి అయినా స్కానింగ్ పరీక్షలు చేయిస్తున్నరు.. వైద్యులు దేవుళ్లంటరు కదా..! ఆ దేవుళ్ల సహకారంతోనే ఆడో మగో తెలుసుకుంటున్నరు.. పాప అయితే కడుపులోనే కాలరాస్తున్నారు. ఈ క్రమంలో అమ్మనూ బలిచేస్తున్నారు. కొందరేమో నేను పుట్టినంక వదిలించుకుంటున్నారు.. మరికొందరు పురిట్లోనే చంపితే, ఇంకొందరు కాలువలు, చెత్తకుప్పల్లో పడేస్తున్నరు.. ఎంత దయనీయ స్థితి. కుక్కలో పందులో పీక్కతింటున్నా జాలి చూపరు.. ఇట్ల చేయవట్టే నాలా ఆడపిల్లలు తగ్గిపోతున్నారు. గణాకాంల ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఆరేళ్లలోపు బాలుర కంటే బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోయింది.. ఇక.. ఏ ఇంటికైనా నేనుంటేనే కళ..! కాళ్ల గజ్జెలతో ఇల్లంతా తిరుగుతుంటే అదో సందడి..! ఏ పండుగైనా నాతోనే..! రాఖీ పౌర్ణమి వచ్చిందంటే ఒక వేడుకే..! నేను లేని ఇంట్లో అన్నదమ్ములకు ఒక లోటే..! బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు ఊరుకే అందం..! అందరం ఒక చోట చేరి ఆడుతుంటే కన్నుల పండుగే..! కానీ, నేడు ఆడపిల్లలు లేక బోసిపోయే ఇండ్ల సంఖ్య లెక్కకుమించి పోతున్నది.. మొన్నటి దాకా, ముగ్గరు వద్దు ఇద్దరు ముద్దు.. అనుకున్నరు.. ఇప్పుడు ఇద్దరు వద్దు.. ఒక్కరే ముద్దు అనుకుంటున్నరు.. ఇది బాగానే ఉన్నది.. కానీ, కొందరు ఆ ఒక్కరు కూడా వారసుడే కావాలనుకుంటున్నారు.. ఆడ పిల్లను బలిచేస్తున్నారు.. అందుకే పెళ్లీడొచ్చిన అమ్మాయిలు కరువవుతున్నారు.. ఒకప్పుడు మా తల్లిదండ్రులు అబ్బాయిల కోసం తిరిగే వాళ్లు.. ఇప్పుడంతా రివర్స్ అయింది.. బ్రాహ్మణ, రెడ్డి, వైశ్య, వెలమ లాంటి సామాజిక వర్గాల్లో అమ్మాయిల కొరత తీవ్రంగా ఉంది. ఎంత మంచి ఉద్యగమున్నా.. ఎంత డబ్బున్నా.. ఎన్ని విద్యార్హతలున్నా అబ్బయిలకు ఆడపిల్లలు దొరకడం కష్టం మారింది.. కన్యాశుల్కం తరహాలో ఎదురుకట్నమిచ్చి పెళ్లి చేసుకుంటున్నారు. కొందరైతే కులాలు వదిలేస్తున్నారు. ఏ కులమైనా ఒకే అంటున్నారు. ఇది మంచి పరిణామమే..! కానీ, ఆడపిల్లల సంఖ్య తగ్గిపోవడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరింత అంతరం పెరిగే ప్రమాదమున్నది.

ఇన్నాళ్లూ ఆడపిల్లలంటే అందరూ చిన్నచూపు చూసేటోళ్లు.. ఈ సృష్టికి మూలం.. ఆమెను రక్షించుకుంటేనే మనుగడ.. కానీ, సమాజంలో వివక్ష నేటికీ పోవడం లేదు.. ఆడపిల్ల అంటే ఆడ.. పిల్ల కాదు, మన పిల్ల అనే భావన చాలా మందిలో రావడం లేదు.. పాప పుట్టిందంటే చాలు ఏదో తప్పు చేశామన్న భావనకు లోనయ్యే వారే ఎక్కువగా ఉంటున్నారు. ఎక్కడో ఓ చోట బలిచేస్తూనే ఉన్నారు. ఇలా చేసుకుంటూ పోతే ఏదో ఒకరోజు మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది.. అమ్మాయి కనిపించకుండా పోయి చివరికి పురుషులే మిగిలే భయంకర పరిస్థితి వస్తుంది.. ఇది సమాజానికి చాలా ప్రమాదకరం.. అందుకే అబ్బాయే కావాలని కోరుకునే వారంతా మారాలి.. ఎవరైనా ఒకటే అనుకోవాలి.. నేను పుడితే అదృష్టంగా భావించే రోజు రావాలి.. నిజానికి అబ్బాయి కంటే నాతోనే కుటుంబంలో ఆనందముంటుంది.. నేనుంటేనే ఇంట్లో సందడి.. కొడుకు బతుకు దెరువు కోసం ఎక్కడికో ఎగిరిపోతే అమ్మానాన్నలకు చివరి దాకా ప్రేమానురాగాలు పంచేది కూతురే..! ఎక్కడికెళ్లినా మనల్ని గుర్తించుకునేది ఆడపిల్లే..! ఈ విషయాన్ని ఏ ఒక్కరూ మరువద్దు..!



### ఎందుకమ్మా..ఇలా చేస్తున్నావ్..!

*అమ్మా... నేను కడుపులో పడ్డ క్షణం నుంచే నువ్వు ఎంతో సంబురపడుతవ్.. నేను ఎదుగుతున్న కొద్దీ ఎన్నో కలలుగంటవ్.. కడుపులోనా కదలికలను చూసి మురిసిపోతవ్. నా రూపాన్ని ఊహించు కుంటూ గడుపుతవ్. కొడుకు మీద ఆశో లేక.. నాన్న ఒత్తిడితోనే స్కానింగ్ చేయించుకుంటవ్.. ఆడపిల్ల అని తెలిస్తే వద్దనుకుంటవ్.. ఇదేం న్యాయం అమ్మా..! నువ్వు కూడా ఒక ఆడదానివే కదమ్మా.. అమ్మాయి.. పుడితే మహాలక్ష్మి అంటారు కదా.. మరి నువ్వే చిన్న చూపు చూస్తే ఎలా అమ్మా..?*



### ఇది న్యాయమా నాన్నా..?

*నాన్నా.. అమ్మ కడుపుతో ఉందని తెలిసి మస్తు సంతోషపడుతవ్... పుట్టేది వారసుడే కావాలని కోరుకుంటవ్.. తొమ్మిది నెలలు నా గురించే ఆలోచిస్తవ్.. నేను పుడితే కుంగిపోతవ్.. అమ్మను హింసిస్తవ్.. అన్నను మంచిగ చూస్తవ్.. నన్నేమో పట్టించుకోవు.. ఆడపిల్ల అంటే ఆడ.. పిల్ల అనుకుంటన్నవ్ గానీ, పిల్ల అని ఎందుకు అనుకోవు నాన్నా..? నేను మీ వారసురాలినే కదా నాన్నా..*

**- ఇదీ ఆడపిల్ల ఆక్రందన**

### చూడండి 'పాప'ం..



జిల్లాలో గత ఐదేళ్లుగా కొందరు శిశువులను వదిలేసి వెళ్లి పోయారు. చనిపోయి, ప్రాణాలతో దొరికిన వారిలో ఆడ శిశువుల సంఖ్యనే ఎక్కువగా ఉండటం చూస్తే జనాల్లో ఇంకా వివక్ష మూర్కత్వం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

### నాట్య మయూరి బబిత..

ఆ చిన్నారి అభినయం చూస్తే సత్యభామ గుర్తుకొస్తుంది.. చురుగ్గా, లయబద్ధంగా కదిలే పాదాలు శిల్ప సదృశ్యమైన దేహ భంగిమలు.. హస్తాలు, కళ్లతో చేసే కదలికలు.. ముఖంలో చూపించే భావాలు.. ముకాభినయం.. సాత్వికాభినయం..ఆ కూచిపూడి కళాకారిణి 'బబిత' సొంతం.. కేవలం ఐదేళ్ల ప్రాయంలోనే నాట్యాన్ని ప్రదర్శించి గిన్నీస్ బుక్ రికార్డ్సులో స్థానం సంపాదించింది.

### కొడుకులంతా గంజి పోస్తున్నారా..!



ఆడపిల్ల పుట్టగానే అయ్యో అని నిట్టూరుస్తున్న వారు.. మగ బాబు పుట్టగానే వెయ్యి ఓల్టుల విద్యుత్తు కాంతితో మెరిసిపోతున్న వారు ఒక్క సారి సమాజంలో జరుగుతున్న సంఘటనలను బేరీజు వేసుకోవాలి.. ఇప్పుడు చాలా ఊళ్లలో తల్లిదండ్రులు ఆ కొడుకులు ఉంటే ఏం లాభం గంజి పోస్తున్నారా ఏంటీ బిడ్డలే లేకుంటే మా గతి ఏమయ్యేదో అంటూ అన్నం పెట్టని కొడుకులనుద్దేశించి తల్లిదండ్రుల నోటి నుంచి వినపడని గ్రామా లెక్కడైనా ఉన్నాయా..? దాదాపుగా లేవనే చెప్పొచ్చు.. అందరూ అలానే ఉండరనుకోండి.. అమ్మానాన్నలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకునే కొడుకులూ ఉన్నారనుకోండి.

### వారు లేని వ్యవసాయం ఉందా..



మీరు ఏ వ్యవసాయ చేనుకైనా వెళ్లండి కలుపు తీస్తున్న వారిని చూడండి.. వరి నాట్లు వేస్తున్న వారిని గమనించండి. అందులో నూటికి 90శాతానికి మించి మహిళలే ఉంటారు.. అసలు వారు రాకుంటే పనులే సాగవు.. జిల్లాలో 4లక్షల మంది వరకు రైతులు ఉంటే సరి సమానంగా మహిళా రైతులు పురుషులతో సమానంగా వ్యవసాయ బాధ్యతలు చూసుకుంటారు.

# వసంత పంచమికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

■ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ■ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
■ రెండు రోజులపాటు భక్తులకు అన్నదానం చేయాలి ■ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం

**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

వసంత పంచమి వేడుకలకు బాసర ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాసర సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసంత పంచమి పండుగను పురస్కరించుకొని ఫిబ్రవరి 2,3వ తేదీల్లో బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని అంచనా వేసి తగిన విధంగా క్యూలైన్లను, అదనపు అక్షరాభ్యాస మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, వృద్ధులకు పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలు చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు రోజులపాటు భక్తులకు నిరంతరం అన్నదానం ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు.



ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్టాండ్‌ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి భక్తులను రవాణా చేయనీయకుండా, అధిక చార్జీలు వసూలు చేయకుండా పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి నది, సరస్వతి ఆలయం దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించి దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో బాసర దేవాలయ ఈవో నవీన్ కుమార్. అసిస్టెంట్ ఈవో సుదర్శన్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మత్స్యశాఖ ఏడి రాజ నరసయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వేడుకలకు ఆహ్వానం..**

బాసర శ్రీజ్ఞానసరస్వతి దేవస్థానంలో నిర్వహించే వసంత పంచమి వేడుకల రావాలని అర్చకులు, వైదిక బృందం కలెక్టర్ అభిలాష అభినవ్ను ఆహ్వానించింది. ఈమేరకు గురువారం కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధానార్చకులు సం జీవ్ పూజారి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

**ఎస్పీని కలిసిన పండితులు..**

జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బాసర వేద పండితులు ఎస్పీ జానకీషర్మిలను మర్యాదపూ ర్వకంగా కలిశారు. బాసరలో నిర్వహించే వసంత పంచమి ఉత్స వాలకు రావాలని ఆహ్వానించారు. అమ్మవారి ప్రసాదం అందజేశారు.



---

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో

## రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ పర్యటన

### జిల్లా కేంద్రం నుంచి ప్రారంభం

**ఆదిలాబాద్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని కిసాన్ చౌక్‌లో ఉదయం 11గంటలకు రైతు విగ్రహానికి పూలమాలలు వేసి అధ్యయన కమిటీ సభ్యులు పర్యటన ప్రారంభిస్తారు. అక్కడి నుంచి బేల మండలం రేణిగుంటకు వెళ్తారు. గ్రామ రైతు జాదవ్ దేవ్రావు ఇటీవల ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని కమిటీ సభ్యులు పరామర్శించనున్నారు. ఆతర్వాత పంట చేలను సందర్శించి రైతులతో మాట్లాడనున్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్ గూడలో రైతులతో అధ్యయన కమిటీ సమావేశం కానుంది. వివరాలు జోగురా మన్న వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ వారికి మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తుందని పేర్కొన్నారు. ఆ తర్వాత రైతుల ఆత్మహత్యలపై అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచనున్నట్లు ఆయన తెలిపారు.

## క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**ఉట్నూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు క్రీడల్లో, చదువులో పోటీ తత్వాన్ని అలవాటు చేసుకుని అన్నింట్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామంలో చినజీయర్, సన్రైజర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలు, జీయర్ పాఠశాల 21వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దట్టమైన కవ్వాల్ అరణ్యంలో అడవి బిడ్డలు చదువుకు దూరం కాకూడదనే మంచి ఉద్దేశంతో చిన్న జీయర్ స్వామి జీయర్ గురుకులాలను స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. జీయర్ గురుకులాలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నాయని, ఉన్నత చదువులు చదువుకొని ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, డాక్టర్ల, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆటల్లో రాణించేందుకు ఈ ఏడాది నుండి క్రీడల పోటీలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. జీయర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. అల్లంపల్లి, వాయిపెట్, అంకేన రాయదారి గ్రామాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఈ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఖానాపూర్ నియోజవర్గంలోని కవ్వాల్ అభయారణ్యంలో పీసీసీఎఫ్ చీఫ్ రాకేష్ డోబ్రియాల్ పర్యటన ఉంటుందని, అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పీసీసీఎఫ్ చీఫ్ పర్యటన ఖరారు అయిందన్నారు. అల్లంపల్లి గ్రామంతో పాటు గంగాపూర్ గ్రామంలో పీహెచ్సీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగు పథకాలపై జరుగుతున్న గ్రామ సభలలో పేర్లు రాని వారు దిగులు చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



తుది దశకు చేరిన..

## వర్గీకరణ పోరాటం

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ

**నిర్మల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటం తుది దశకు చేరిందని, ఈ సారి ఎలాగైనా సాధించి తీరుతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు కార్యక్రమ ప్రచారంలో భాగంగా గురువారం నిర్మల్‌కు వచ్చారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డబ్బు కొట్టారు. అక్కడి నుంచి ర్యాలీగా స్థానిక టీఎన్జీవోస్ భవనానికి చేరుకుని సమావేశంలో మాట్లాడారు. మాదిగలు, మాదిగ ఉపకులాలు వాస్తవానికి వెనుకబడి ఉన్నాయన్నారు. అందుకే వారికి న్యాయం జరగాలని లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతి కోసమే ఏపార్టీకైనా మద్దతిచ్చామన్నారు. యుద్ధం చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణకు అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు. దీంతో వర్గీకరణకు మార్గం సుగమమైందని తెలిపారు. దీనిని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వర్గీకరణకు అనుకూలంగా ఉన్న రేవంత్ రెడ్డిపై కొంత మంది పలుబడి, డబ్బులు, టీవీ, పేపన్, రాజకీయ ప్రాబల్యం చూపుతున్నారన్నారు. ఫిబ్రవరి 7న మాదిగల సత్తా చాటుదామన్నారు. ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, సీనియర్ నాయకులు కత్తి నరేందర్, నల్లూరి పోశెట్టి, గాజుల రవికుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బుర్రి సతీశ్, నాయకులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ



**ముథోల్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

బాసర ఆర్జీయూకేటీ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు టీమ్ వైకింగ్స్ విష్ణ నేషనల్ కాన్సంట్రేట్ కానో కాంపిటీషన్ (వీఎన్సీసీ) పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించారు. విద్యార్థులను ఇన్చార్జి వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ అభినందించారు. 14 మంది సభ్యుల జట్టు వైకింగ్స్, మెద క్ జిల్లా నర్సాపూర్‌లోని బీవీరాజు ఇనిస్టిట్యూట్ లో జరిగిన ప్రతిష్టాత్మక పోటీలో అత్యుత్తమ విజయం సాధించిందని పేర్కొన్నారు. తేలికైన కాంక్రీట్ పడవను రూపొందించడం, నిర్మించడం ద్వారా బృందం అసాధారణమైన ఇంజినీరింగ్ నైపుణ్యాలను ప్రదర్శించిందన్నారు. ఇది అద్భుతమైన స్థిరత్వం, తేలి క, బలం, యుక్తి, ఓర్పును ప్రదర్శించిందని పేర్కొన్నారు. 18 జట్లు ఇందులో పాల్గొనగా టీమ్ వైకింగ్స్ ఎండ్యూరెన్స్ టెస్ట్, రిపోర్ట్ సమర్పణ కేటగిరీలో రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్డీ ప్రొఫెసర్ మురళి దర్శన్, అసోసియేట్ డీన్ డాక్టర్ మహేశ్, సివిల్ ఇంజినీరింగ్ హెచ్డీ ఖలీల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

---

ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు

## ఆంగ్లంలో పట్టు సాధించేలా కృషి చేయాలి

### ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, జనవరి 23 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న ప్రైమరీ విద్యార్థులకు ఇంగ్లిష్ భాషా పై పట్టు సాధించేల అధికారులు కృషి చేయాలనీ ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సూచించారు. బుధవారం ఐటీడీఏ పీఓ క్యాంపు కార్యాలయంలో అధికారులతో పీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంగ్లీష్ కార్యక్రమం అమలుకు సంబంధించిన పురోగతిపై అధికారులు పీఓ కు వివరించారు. కార్యక్రమానికి సంబంధించిన తాజా వివరాలు, వివిధ పాఠశాలలలో నిర్వహిస్తున్న పోటీలు, విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషపై ఆసక్తిని పెంపొందించే విధానాలపై చర్చించారు. అధికారులనుద్దేశించి పీఓ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఐటీడీఏ పరిదిలో అన్ని ఆశ్రమాల్లో పాఠశాలల్లోనీ ప్రైమరీ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సాహిత్యంపై ఆసక్తి పెంపొందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు.



గెలుపుదండాలకు సంబందించి లోగోను పీఓ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏసీఏంఓ జగన్, విభా ప్రోగ్రామ్ మేనేజర్ వీరనారాయణ, ఎల్ఎఫ్లబ్ల్యూ టీమ్ సభ్యులు విజయ్ కుమార్, లక్ష్మణ్, ప్రసాంత్ పాల్గొన్నారు.